క్లుప్తంగా

బెల్టు షాపులపై దాడులు



చంద్లాపూర్‌లో స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లు

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని చంద్లాపూర్‌లో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టు షాపులపై సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ పోలీసులు, చిన్నకోడూరు పోలీసులు బుధవారం దాడులు చేశారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా బూర కిషన్ బెల్ట్ షాపు నడుపుతున్నాడన్న విశ్వసనీయ సమాచారం మేరకు అతడి ఇంట్లో సోదాలు చేయగా 5,400 లీటర్ల విస్కీ బాటిల్స్ ఉన్నట్లు గుర్తించారు. మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని అతడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ బాలకృష్ణ తెలిపారు.

పేదల దాహార్తి తీర్చిన సత్యసాయి

మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత



సత్యసాయికి పూజలు చేస్తున్న మహిళలు

హుస్నాబాద్: పేదల దాహార్తి, ఉచిత విద్య, వైద్యం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా సేవలు అందించిన భగవాన్ శ్రీ సత్యసాయి అని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత అన్నారు. హుస్నాబాద్ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని గాంధీ చౌరస్తాలో భగవాన్ సత్యసాయి 13వ ఆరాధన నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ రజిత మాట్లాడుతూ సత్యసాయి చూపిన మార్గాన్ని అందరూ ఆచరించాలన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, సేవా సమితి కన్వీనర్ దొడ్డి శ్రీనివాస్, ప్రతినిధులు సంధ్యావళి, దొడ్డిలక్ష్మి, కొత్తపల్లి రవీందర్, స్వరూప, జ్యోతి, చంద్రకళ, జయ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లకు మరమ్మతులు చేయాలని వినతి



వినతి పత్రం అందిస్తున్న సీపీఎం నాయకులు

కొముురవెల్లి(సిద్దిపేట): మండలంలోని పలు రోడ్లు ప్రమాదాలకు నిలయంగా మారాయని వెంటనే వాటికి మరమ్మతులు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. బుధవారం పార్టీ కార్యకర్తలతో కలసి తహసీల్దార్ లక్ష్మీనారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాంసాగర్ నుంచి చేర్యాలకు, అయినాపూర్ నుంచి తపాస్‌పల్లి రోడ్లు దెబ్బతిన్నాయని, అయినాపూర్‌లో ఇటీవల వేసిన రోడ్డు గుంతలుపడిందన్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని కోరారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలు ప్రారంభం

మద్దూరు(హుస్నాబాద్): మండలంలోని లద్నూరు గ్రామంలో బుధవారం బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలు ప్రారంభమయ్యాయి. అర్చకులు కొడకండ్ల రాధాకృష్ణశర్మ, దూసకంటి రాజేష్ శర్మ వైదిక నిర్వహణలో గణపతిపూజ, పుణ్యాహవాచనం, అంకురార్పణ, స్థాపిత దేవత హవనం, జలాధివాసం, దేవత ఆహ్వానం నిర్వహించారు. అనంతరం ప్రతిష్ఠాపన విగ్రహాలను గ్రామంలో ఊరేగించారు. కార్యక్రమంలో బొడ్రాయి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఇర్రి రాజిరెడ్డి, గౌరవ అధ్యక్షుడు పుట్ట వెంకటరమణారెడ్డి, ఎంపీటీసీ గుజ్జుల సమ్మయ్య, మాజీ సర్పంచ్ జీడికంటి సురేష్, దుర్గమ్మ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు అన్నోజు కనకాచారి, నాయకులు పాల్గొన్నారు.

బీఎస్పీ మెదక్ ఎంపీ అభ్యర్థిగా ఈశ్వర్

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పటాన్‌చెరువు మండలం రుద్రారం గ్రామానికి చెందిన బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడపాట్ల ఈశ్వర్‌ను మెదక్ లోక్‌సభ అభ్యర్థిగా ప్రకటిస్తూ పార్టీ కేంద్ర సమన్వయకర్త రాంజీ గౌతమ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్ బుధవారం బీఫాం అందజేశారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ 30 ఏళ్లుగా పార్టీ బలోపేతం కోసం పని చేశానన్నారు. గురువారం మెదక్ కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ వేస్తున్నానని, కార్యకర్తలు తరలిరావాలని కోరారు.



ఈశ్వర్‌కు బీఫాం అందజేస్తున్న నాయకులు

ఇంటర్ ఫలితాల్లో బాలికల హవా

- సత్తా చాటిన ప్రభుత్వ కాలేజీల విద్యార్థులు
- రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు
- అభినందించిన అధ్యాపకులు



హుస్నాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థినులను అభినందిస్తున్న అధ్యాపకులు

హుస్నాబాద్: తెలంగాణ రాష్ట ప్రభుత్వం ఇంటర్ బోర్డు బుధవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో మెరిసారు. ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ఉత్తమైన మార్కులు సాధించి ఔరా అనిపించారు. హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 84 శాతం, ఫస్టియర్‌లో 60 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో విలాసగారం కావ్య 973, చెన్నపు అభినయ శ్రీ 909, బైపీసీలో అయిలేని నందిని ప్రియా 978, మిడిమాలపు ఐశ్వర్య 958, సీఈసీలో తిప్పట్ల ఐశ్వర్య 866, మందలోజు లహరిక 862, హెచ్ఈసీలో దొంతరవేని హరిప్రియ 884, గీకురు కీర్తన 844 మార్కులు సాధించారు. అలాగే ఫస్టియర్ ఎంపీసీలో ఆకాడపు శ్రీనిత్య 470కి 461, సావుల శ్రీజ 455, బైపీసీలో గీకురు మౌనిక 395 మార్కులు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 60 శాతం, ఫస్టియర్‌లో 56 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఎం.శివ 957, బోయిని అరవింద్ 945, బైపీసీలో ఎస్.దీపిక 820 మార్కులు సాధించారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 54 శాతం, ఫస్టియర్‌లో 37 శాతం ఉత్తీర్ణత సాధించారు. హుస్నాబాద్‌లోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్సియల్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం 85 శాతం, ఫస్టియర్ 83 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం సీఈసీ విభాగంలో రూబినా 954, అలీమా 923, అర్చన, ఫస్టియర్‌లో ఫాతీమా 474, ఎండీ జోహ 471, అభినయ శ్రీ 453 మార్కులు సాధించారు. అలాగే ద్వితీయ హెచ్ఈసీ లో శ్రావణి 791, శ్రీజ 752, ఫస్టియర్‌లో అశ్విని 484, మహేశ్వరి 454 మార్కులు సాధించారు.

కోహెడ(హుస్నాబాద్): కోహెడ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ పరీక్ష ఫలితాలలో ప్రతిభ కనబర్చారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాలకు చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపీసీలో దాము నాయక్ 970 మార్కులు, ఎంపీసీలో సురేష్ 923 మార్కులు సాధించారు. ఫస్టియర్ ఎంపీసీలో తిరుపతి 444 మార్కులు, బైపీసీలో విఘ్నేష్ 415 మార్కులు సాధించారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంపీసీలో 872 మార్కులు సాధించగా, బైపీసీలో 850 మార్కులతో సత్తాచాటారు. సాంఘిక సంక్షేమ పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత, ప్రభుత్వ జూనియర్ కళాశాల 62.60 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ చలపతి, రవీందర్‌రెడ్డి తెలిపారు.



దామునాయక్ (970) సురేష్ (923)

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి శివారు ఎల్లంపల్లె మోడల్ కాలేజీలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఎం.సౌమ్యకు బుధవారం వెలువడిన ఇంటర్ ఫలితాలలో 933 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ హర్జీత్‌కౌర్ తెలిపారు. బైపీసీ మొదటి సంవత్సరంలో డి.అంకిత 429, ఎంపీసీలో అర్చన 439 మార్కులు వచ్చాయన్నారు. ఇంటర్ ఫస్టియర్‌లో 51శాతం, ద్వితీయ సంవత్సరంలో 83 శాతం ఉత్తీర్ణులయినట్లు తెలిపారు. బెజ్జంకి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 22 శాతం, ద్వితీయ సంవత్సరంలో 61 శాతం ఉత్తర్ణులైనట్లు అధ్యాపకులు తెలిపారు.



ఎం.సౌమ్య (933) డి.అంకిత (429)

కొండపాక(గజ్వేల్): ఇంటర్ ఫలితాల్లో కొండపాక మోడల్ స్కూల్ ఫస్టియర్‌లో 63 శాతం, ద్వితీయ సంవత్సరం 71 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ వన్నీసా బేగం తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో బుద్ది గీత 974, మంగని ప్రకాశ్ 949, నీల ప్రవల్లిక 930 మార్కులు సాధించారు. ఫస్టియర్ ఎంపీసీలో ఎర్ర నిఖిత 432, బైపీసీలో సున్నపు అర్చన 415, ఎంఈసీలో జయశ్రీ 364, సీఈసీలో ఆదిత్య 377 మార్కులు సాధించారు. విద్యార్థులను ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.



బుద్ది గీత (974) ప్రకాశ్ (949)



నీల ప్రవల్లిక (930)

వర్గల్(గజ్వేల్): ఇంటర్ ఫలితాల్లో వర్గల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికలు చక్కని ప్రతిభతో టాపర్లుగా నిలిచారు. మొత్తం 82 మందికి 43 మంది ఉత్తీర్ణులయ్యారు. శేరిపల్లి గ్రామానికి చెందిన జిన్న అక్షిత ఎంపీసీలో 1000కి 939 మార్కులు, వర్గల్‌కు చెందిన పసుల పౌర్ణమి 914 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. విద్యార్థినులను ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు. ఫస్టియర్‌లో 41.02 శాతం సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.



జిన్న అక్షిత (939) పౌర్ణమి (914)

చిన్నకోడూరు(సిద్దిపేట): ఇంటర్ ఫలితాల్లో చిన్నకోడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల 8 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించింది. జిల్లాలో చివరి స్థానంలో నిలిచింది. బైపీసీ ద్వితీయ సంవత్సరంలో బి.లాస్యశ్రీ 973 మార్కులు సాధించింది.



లాస్యశ్రీ (973)

తొగుట(దుబ్బాక): ఇంటర్ ఫలితాల్లో మండలంలోని రాంపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తాచాటారు. ద్వితీయ సంవత్సరంలో 80 శాతం, వృత్తి విద్యాకోర్సులో 95 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ గన్న బాలకిషన్ తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో అక్షయ, మానస 912, బైపీసీలో నవ్య 929, మన్నె ప్రవళిక 923, సీఈసీలో అజయ్ 795, ప్రశాంత్ 742, హెఈసీలో ఎం.అక్షయ 780, వృత్తి విద్యాకోర్సులో బి.బార్గవి 936, ఎ.బార్గవి 913 మార్కులు సాధించారని ఆయన తెలిపారు. ప్రథమ సంవత్సరం వృత్తి విద్యాకోర్సులో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. పడిగె బార్గవి 500 మార్కులకు 487 మార్కులు సాధించింది.



ఎల్.అక్షయ (912) ఎం.నవ్య(929)

దుబ్బాక: ఇంటర్ ఫలితాల్లో దుబ్బాక విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో సత్తా చాటారు. దుబ్బాక ప్రభుత్వ జూనియర్ కళాశాల, టీఎంఆర్ 94 శాతం ఉత్తీర్ణత సాధించాయి, తెలంగాణ మోడల్ స్కూల్ లచ్చపేటకు చెందిన సుమతి ఎంపీసీలో 947 మార్కులు, బైపీసీలో పల్లవి 946 మార్కులు సాధించారు. అలాగే దుబ్బాక ఎస్ఆర్ కళాశాలకు చెందిన ఎండీ అల్ఫీషా ఇంటర్ ఫస్టియర్ సీఈసీలో 489 మార్కులు, ఇంటర్ ఎంపీసీలో కె.వరలక్ష్మి 985 మార్కులు సాధించారు.



అల్ఫీషా (489) వరలక్ష్మి (985)

హుస్నాబాద్ రూరల్: హుస్నాబాద్ మండలంలోని జిల్లెలగడ్డ గిరిజన ప్రతిభ గురుకుల కళాశాల విద్యార్థులు బుధవారం విడుదల అయిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ కనబర్చారు. 98 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ మధు తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఏ.మహేశ్ 969, వీరన్న 961, జి.వినయ్ 960, బైపీసీలో పి.ధర్మా 969, మోహన్ 968, పవన్ 959 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో జె.నవీన్ 466,సాయికుమార్ 463, సత్య 462, బీపీసీలో జి. సిద్దార్థ 436, అజేయ్ 426, కొటేశ్ 420 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులు, కళాశాల లెక్చరర్లను ఆర్‌సీఓ వెంకన్న అభినందించారు.



ఏ.మహేశ్ (969) పి. ధర్మా (969)



జె. నవీన్ (466) సిద్దార్థ (436)

జగదేవ్‌పూర్(గజ్వేల్): ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల, టీఎస్ఎంఎస్ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. జగదేవ్‌పూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 84 శాతం, ప్రథమ సంవత్సరంలో 63 శాతం ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపాల్ రాజన్న నాయక్ తెలిపారు. అదే విధంగా ఆదర్శ గురుకుల పాఠశాలలో ద్వితీయ సంవత్సరంలో 92 శాతం, ప్రథమ సంవత్సరంలో 67 శాతం ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ స్టీవరాజు తెలిపారు.



శిరీష (937)

మిరుదొడ్డి(దుబ్బాక) : ఇంటర్ ఫలితాల్లో మిరుదొడ్డి తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్/కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. 93 శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకండ్ ఇయర్‌లో డి. జ్యోతి ఎంపీసీలో 976 మార్కులు, చిత్తారు శ్రావణి బైపీసీలో 929, దావత్ మానస సీఈసీలో 768 మార్కులు సాధించారు. ఫస్ట్ ఇయర్‌లో తోట ప్రణీత్ రెడ్డి ఎంపీసీలో 463, పిట్ల రుతిక బైపీసీలో 401, అక్కరాజు హారిక సీఈసీలో 461 మార్కులు సాధించారు. కాగా మిరుదొడ్డి కేజీబీవీలో జె.అక్షయ ఎంపీసీలో 964 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. అల్వాలలోని టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ జూనియర్ కళాశాల (బాలుర)లో ఎంపీసీలో జి.నాగేందర్ 942 మార్కులు, బైపీసీలో వీర భద్రేష్ 929 మార్కులు సాధించారు. మిరుదొడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎల్.మానస ఎంపీసీలో 898 మార్కులు, కావ్య 864, డి.అంజలి బైపీసీలో 889, జె.అనిత 865 మార్కులు సాధించింది.



జ్యోతి (976) శ్రావణి (929)



మానస (768)

ఎన్సాన్‌పల్లిలో..

సిద్దిపేట అర్బన్: ఇంటర్ ఫలితాల్లో మండల పరిధిలోని ఎన్సాన్‌పల్లిలోని తెలంగాణ గురుకుల బాలికల కళాశాల విద్యార్థినులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో పి.అశ్విని 470కి 466 మార్కులు, స్ఫూర్తి 465 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం బైపీసీలో ఎస్. దీపిక 440 కి 435, ఆర్.పూర్ణిమ 435, టి. స్పందన 434 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఎం.సంతోష 1000కి 985, వి. స్నేహిత 981, బైపీసీ విభాగంలో ఎం.వర్షిత 977, బి.భవాని 975 మార్కులు సాధించారు. విద్యార్థినులను ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్‌రెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో..



కె.శైలజ(989) సాయివైష్ణవి(983)

గజ్వేల్‌రూరల్: ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ జూనియర్, మైనార్టీ కళాశాలలు, మోడల్‌స్కూల్ విద్యార్థులు బుధవారం వెలువడిన ఫలితాలలో సత్తా చాటారు.

గజ్వేల్ బాలికల ఎడ్యుకేషన్ హబ్‌లోగల తెలంగాణ రాష్ట్ర ఆదర్శ గురుకుల పాఠశాల ఇంటర్ సెకండ్ ఇయర్ ఎంపీసీలో శైలజ 989, బైపీసీలో సాయి వైష్ణవి 983 మార్కులతో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులను సాధించారు. మొదటి సంవత్సరంలో ఎంపీసీలో జె.సంధ్య433, బైపీసీలో షహనాజ్ సుల్తానా412 మార్కులు సాధించినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో దార కల్యాణి 370, బైపీసీలో త్రిష 398, సీఈసీలో డి.అక్షయ 445, ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో జె.మహేశ్వరి 916, బైపీసీలో నందిని 931, సీఈసీలో డి.భార్గవి 842 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ శశికళ తెలిపారు. అలాగే పట్టణంలోని బాలుర హబ్‌లోగల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన పి.మనోజ్‌కుమార్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 945, బైపీసీ ద్వితీయ సంవత్సరంలో ఎన్. చరణ్ నాయక్ 890 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ వాసవి తెలిపారు.

కేజీబీవీలో ఉత్తమ ఫలితాలు

చేర్యాల(సిద్దిపేట): ఇంటర్ ఫలితాల్లో మండలంలోని కేజీబీవీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు స్పెషల్ ఆఫీసర్ కృష్ణవేణి తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 89 శాతం, ద్వితీయ సంవత్సరంలో 87 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. ఎంపీహెచ్‌డబ్ల్యూ మొదటి సంవత్సరం విద్యార్థిని సాయిదీప్తి 500లకు 492 మార్కులు, ద్వితీయ సంవత్సరంలో బి.కవిత 920, ఎస్.పూజ 910 మార్కులు సాధించినట్లు తెలిపారు.



ముమ్మరంగా వాహనాల తనిఖీ

- రూ.1.30 లక్షలు స్వాధీనం
- గ్రీవెన్స్ కమిటీకి అందజేత



గౌరారం వద్ద సీజ్ చేసిన నగదుతో ఎస్‌ఐ శివకుమార్

కొముురవెల్లి(సిద్దిపేట): లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా మండలంలోని రసులాబాద్‌లో ఎస్‌ఐ నాగరాజు సిబ్బందితో కలసి బుధవారం వాహనాల తనిఖీ చేపట్టారు. కిష్టంపేట గ్రామానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి తన కారులో ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకెళ్తున్న రూ.60 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు.

వర్గల్(గజ్వేల్): లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో వర్గల్ మండలం గౌరారం పోలీస్‌స్టేషన్ సమీప కమాన్ వద్ద బుధవారం ఎస్‌ఐ శివకుమార్ వాహన తనిఖీలు చేపట్టారు. గజ్వేల్‌కు చెందిన మహ్మద్ నబీ ఎలాంటి ఆధారాలు లేకుండా రూ. 70 వేలు తన బొలెరో వాహనంలో తీసుకెళ్తున్నట్లు గుర్తించారు. ఆ మొత్తం సీజ్ చేసి సిద్దిపేట గ్రీవెన్స్ కమిటీకి అందజేశామని ఎస్‌ఐ తెలిపారు. ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున సరైన ఆధారాలు లేకుండా రూ.50 వేలకు మించి నగదు తీసుకెళ్లొద్దని పోలీసులు అధికారులు సూచించారు.

జిజ్ఞాసలో సత్తా చాటిన విద్యార్థినులు

గజ్వేల్‌రూరల్: రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన 2024 స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టు (జిజ్ఞాస) పోటీల్లో గజ్వేల్ బాలికల ఎడ్యుకేషన్ హబ్‌లో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ పీవీ ఉమాశశి తెలిపారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ కమిషనర్ కాలేజీ ఎట్ ఆధ్వర్యంలో జరిగిన జిజ్ఞాస 2024 పోటీలలో ఫిజిక్స్ విభాగంలో డాటా ట్రాన్స్‌మిషన్ యూజింగ్ లై-ఫై అంశంలో డాక్టర్ పి.సౌజన్య పర్యవేక్షణలో ఎంపీసీఎస్ ఫైనల్ ఇయర్ విద్యార్థినులు సాత్విక, మానస, పూజ, నమిత, ఎంపీసీ ఫైనల్ ఇయర్ విద్యార్థినులు పావని, సారక్క ప్రథమ బహుమతి గెలుపొందారన్నారు.

నాచగిరిలో స్వాతి నక్షత్ర మహోత్సవం



నాచగిరిలో మూలమంత్ర హవనం నిర్వహిస్తున్న అర్చకులు

వర్గల్(గజ్వేల్): నాచగిరి శ్రీలక్ష్మీనృసింహ క్షేత్రంలో బుధవారం స్వాతి నక్షత్ర మహోత్సవం ఘనంగా జరిగింది. స్వామివారి జన్మనక్షత్రం పురస్కరించుకుని తెల్లవారు జామున అర్చకులు గర్భగుడిలో మూలవిరాట్టుకు విశేష అభిషేకం చేశారు. పూలమాలికలు, పట్టువస్త్రాలు, సర్వాభరణాలతో స్వామివారిని అలంకరించారు. యాగశాలలో మూలమంత్ర హవనం, పూర్ణాహుతి జరిపారు. ఉత్సవంలో భక్తులు పాల్గొని, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

గడువు పొడిగింపు

గజ్వేల్‌రూరల్: పాలిటెక్నిక్ కళాశాలలో ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సుల ప్రవేశాలకు నిర్వహించే పాలిసెట్-2024 ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు పొడగించినట్లు గజ్వేల్ జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు బుధశారం తెలిపారు. టెన్త్ ఉత్తీర్ణులై పాలిటెక్నిక్ చదివేవారు 28లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. మే 24న ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు www. polycet. sbtet. telangana. gov. in లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

సంక్షిప్త వార్తలు

◆ **బొడ్రాయి ఉత్సవాలు ప్రారంభం**

అక్కన్నపేట(హుస్నాబాద్): మండల కేంద్రంలో బొడ్రాయి, దుర్గామాత ప్రతిష్ఠ ఉత్సవాలను బుధవారం ఎంపీటీసీ సభ్యుడు పెసరు సాంబరాజు, మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవ్‌రెడ్డి, కుల సంఘాల ఆధ్వర్యంలో ప్రారంభించారు. బొడ్రాయి, దుర్గామాత విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ నేపథ్యంలో వేద పండితులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

◆ **ఘనంగా శకటోత్సవం**

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని కల్లెపెల్లిలో బండ పెరుమాండ్ల బ్రహ్మోత్సవాల్లో బుధవారం శకటోత్సవం నిర్వహించారు. భక్తులు ఎడ్లబండ్లు, ట్రాక్టర్లు, ద్విచక్రవాహనాలతో గుట్ట చుట్టూ ప్రదక్షిణ చేసి స్వామివారిని దర్శించుకున్నారు.

◆ **ఆర్టీసీ కార్మికులకు వైద్య పరీక్షలు**

గజ్వేల్‌రూరల్: ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు గ్రాండ్ హెల్త్ చాలెంజ్ 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ సురేఖ తెలిపారు. బుధవారం డిపోలో 93 మంది డ్రైవర్లు, కండక్టర్లకు వైద్య పరీక్షలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. నాలుగు రోజులపాటు కార్మికులందరికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జీపీపీ డిపో సీఐ బాబూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

◆ **అంబారిపై ఊరేగిన లక్ష్మీనృసింహుడు**

బెజ్జంకి(సిద్దిపేట): లక్ష్మీనర్సింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో చివరిరోజు స్వామివారిని అంబారిపై బుధవారం ఊరేగించారు. బెజ్జంకితో పాటు శివారు గ్రామాలైన ఎల్లంపల్లి, పాపన్నపల్లికి చెందిన భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శారద, మాజీ సర్పంచ్ సర్సయ్య, భక్తులు పాల్గొన్నారు.

◆ **చలివేంద్రం ఏర్పాటు**

కొముురవెల్లి(సిద్దిపేట): కొముురవెల్లి మల్లికార్జున స్వామి దర్శనానికి వచ్చే భక్తుల దాహార్తిని తీర్చేందుకు ఆలయ అధికారులు ఆలయం వద్ద బుధవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు.

◆ **బీఆర్ఎస్ నాయకుడు సస్పెన్షన్**

దుబ్బాకటౌన్: బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, దుబ్బాక రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు వంగ బాల్‌రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు వంశీ కృష్ణగౌడ్ బాల్‌రెడ్డిని సస్పెండ్ చేసినట్లు ప్రకటించారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు సస్పెండ్ చేశామన్నారు.

◆ **మెదక్‌లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం**

దుబ్బాక: మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం దుబ్బాకతో పాటుగా పలు గ్రామాల్లో పర్యటించి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడారు. ఉమ్మడి మెదక్ జిల్లా బీఆర్ఎస్‌కు గుండెకాయ అన్నారు. మెదక్ పార్లమెంట్ పరధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో కేవలం మెదక్‌లో స్వల్ప ఓట్లతో బీఆర్ఎస్ ఓటమి చెందిందే తప్ప మిగతా ఆరు అసెంబ్లీల్లో భారీ మెజార్టీలతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గెలుపొందారన్నారు. బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు కేవలం మాటల మాంత్రికుడే తప్ప చేతల్లో చూపడన్న విషయం ఇప్పటికే దుబ్బాకలో స్పష్టమైందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు పరిస్థితి ఏమిటో ప్రజలకు తెలుసన్నారు.

◆ **కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్**

ములుగు(గజ్వేల్): కాంగ్రెస్ పార్టీ ములుగు మండల అధ్యక్షుడిగా మామిడ్యాల ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి చెందిన తమ్మల శ్రీనివాస్ నియమితులయ్యారు. బుధవారం గాంధీ భవన్‌లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నర్సారెడ్డితో కలసి శ్రీనివాస్‌కు నియామకపత్రం అందజేశారు.

నామినేషన్ వేసిన బంగారయ్య



నామినేషన్ పత్రం అందజేస్తున్న బంగారయ్య

దుబ్బాక: రాష్ట్ర మేజర్ గ్రామపంచాయతీల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు, దుబ్బాక మున్సిపాలిటీ 10వ వార్డు కౌన్సిలర్ కూరపాటి బంగారయ్య లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేయనున్నారు. మెదక్ ఎంపీ స్థానానికి పోటీచేసేందుకు బుధవారం మెదక్ కలెక్టరేట్‌లో నామినేషన్ దాఖలు చేశారు.

సాక్షి

మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.

యం. నాగరాజు-9010957373
రమేష్ - 9951952990